
# అమెరి'కులాసా' కథలు
## – వంగూరి చిట్టెన్‌రాజు





## - 192 -
# అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు

మార్చ్ 9–10, 2024 తేదీలలో కాకినాడ మహానగరంలో దంటు కళాక్షేత్ర ప్రాంగణంలో అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు దిగ్విజయంగా జరిగింది. వంగూరి ఫౌండేషన ఆఫ్ అమెరికా వారి 30వ వార్షికోత్సవాల సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రచయితల సంఘం వారి సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక సాహితీ సదస్సు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి తెలుగు సాహిత్యానికి సముచితమైన గౌరవం కలిగించింది. రాధిక మంగిపూడి (ముంబై) ప్రధాన నిర్వాహకురాలిగా, సుచిత్ర మూర్తి బాలాంత్రపు (కాకినాడ) , జయ పీసపాటి (హాంగ్ కాంగ్), మునమర్తి కృష్ణవేణి (హైదరాబాద్), లక్ష్మీ రామ్ ప్రసాద్ (విశాఖ), ఉదయశ్రీ చదలవాడ (చెన్నై) లు ఈ రెండు రోజుల సాహితీ సదస్సు వేదిక నిర్వాహకులుగా అద్వితీయంగా సదస్సు ప్రసంగ వేదికలని నిర్వహించారు. మొదటి రోజు సుమారు 500 మంది సభికులతో దంటు కళాక్షేత్ర ప్రాంగణం కిట కిటలాడిపోయింది. రెండు రోజుల ఉపాహారం, పక్కనే ఉన్న గాంధీ భవన్ పవిత్ర ప్రాంగణంలో భోజన సదుపాయాలు, రచయితల పట్ల గౌరవం, రెండు హొటెల్ లలో ఏర్పాటు చెసిన వసతి సదుపాయాలు, వక్తల పారితోషికం మొదలైన ప్రతీ చిన్నా, పెద్ద అంశాలలో సదస్సు నిర్వాహకులు ఎంతో నియమ నిష్టలతో వ్యవహరించి అందరి మన్ననలు పొందారు. వక్తలతో పాటు వదాన్యుల వివరాలు రెండు రోజుల పాటు తెర మీద పదే పదే ప్రకటించి నిర్వాహకులు తమ ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఎంతో హుందాగా ఎవరినీ నొప్పించకుండా వేదిక నిర్వాహకులు ఎంతో సమర్ధవంతంగా, సముచితంగా పాటించిన సమయ పాలన అందరి మెప్పు పొందింది.



ముందుగా ఉదయం 9 గంటలకి 'గురు వందనం" సభలో సర్వశ్రీ ఆచార్యులు కె. కోటారావు, అద్దంకి శ్రీనివాస్, పాలెపు వాణిజా రాణి, గంగిశెట్టి లక్ష్మీనారాయణ గార్లకి వంగూరి చిట్టెన్ రాజు సగౌరవంగా నిర్వహించిన ఉపాధ్యాయుల సత్కారంతో సదస్సు ప్రారంభం అయింది. తరువాత జోస్యుల కృష్ణబాబు నిర్వహణలో 'సరస్వతీ వందనం" సభలో 6 ముద్రణ, శ్రవణ గ్రంధాలు ఆవిష్కరించబడ్డాయి. ఈ సదస్సుకు ప్రధాన అతిధిగా విచ్చేసిన భారత 13వ ఉపరాష్ట్రపతి గౌ. ముప్పవరపు వెంకయ్య






నాయుడు గారు ముందుగా ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలని సందర్శించి వంగూరి సంస్థ ఇతర సభాసదులు ఆసక్తితో వీక్షించి ఆనందించారు. పిమ్మట గౌ. వెంకయ్య నాయుడు గారు, 'పద్మభూషణ్' డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్ గారు, ఫ్రాన్స్ నుంచి వచ్చిన ప్రొ. డేనియల్ నెజెర్స్, వంశీ రామరాజు, యర్రాప్రగడ రామకృష్ణ, వంగూరి చిట్టెన్ రాజు వేదికని అలంకరించి వారి జ్యోతి ప్రజ్వలనతో సదస్సు ప్రారంభం అయింది. వంగూరి చిట్టెన్ రాజు తన స్వాగతోపన్యాసంలో కాకినాడ నగర సాహిత్య ప్రాభవాన్ని ఉటంకించి ఒక రచయిత స్వయంభువు అనీ, తనంతట తనే రచయితగా తీర్చిదిద్దుకునే దైవ సమానుడు అనీ అభివర్ణించారు. తర్వాత వంగూరి సంస్థ ఇటీవల ప్రచురించిన 4 గ్రంధాలని ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు.

తర్వాత ఈ సదస్సు ప్రతినిధుల తరపున గౌ. పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారికి ఆత్మీయ సత్కారం ఎంతో వైభవంగా జరిగింది. తన ప్రధానోపన్యాసంలో గౌ. వెంకయ్య నాయుడు గారు తెలుగు బాష, సాహిత్యాల ఆవశ్యకత మీద సాధికార ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సేవలని ప్రశంసించి అభినందనలు తెలియజేశారు. పిమ్మట సదస్సు కార్యనిర్వాహక సభ్యులని గౌ. వెంకయ్య నాయుడు గారు జ్ఞాపికలతో సత్కరించారు. ఆయన ప్రసంగపాఠాన్ని, సదస్సు ఇతర విశేషాలని అనేక ప్రముఖ పత్రికలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచురించాయి.

ప్రారంభ వేదిక తర్వాత మొదటి రోజు (మార్చ్ 9. 2024) మధ్యాహ్నం నుండి సాయంత్రం 6 దాకా సాగిన 6 ప్రసంగ వేదికలలో సుమారు 80 మంది వక్తలు తమ సాహిత్య ప్రసంగాలు వినిపించారు. యర్రాప్రగడ రామకృష్ణ గారి నిర్వహణలో పారుపల్లి కోదండరామయ్య, యువకవి మల్లిపూడి రవిచంద్ర, డా.ఎస్.పి. భారతి వక్తలుగా తెలుగు భాషోద్యమం మీద ఆసక్తికరమైన చర్చ జరిగింది.

మొదటి రోజు సదస్సు పరాకాష్టగా ప్రముఖ సినీకవి, సాహితీవేత్త భువన చంద్ర గారికి జీవన సాఫల్య పురస్కార ప్రదానం ఎంతో ఆత్మీయంగా జరిగింది. తర్వాత విందు భోజనం, ఆ సమయంలో సుచిత్ర ఆర్ట్ క్రియేషన్స్ వ్యవస్థాపకురాలు శ్రీమతి సుచిత్ర మూర్తి బాలాంత్రపు ఆధ్వర్యంలో జరిగిన వినోద కార్యక్రమంలో రామ్ ప్రసాద్ (విశాఖ), వై.ఎస్. రామకృష్ణ, లలిత, సుచిత్ర, రామ్ మోహన్, పవన్ కుమార్, గాయత్రి తదితరులు తమ మధుర గాత్రంతో అందరినీ ఆకట్టుకున్నారు. దాసుభాషితం వారి కిరణ్, మీనా యోగేశ్వర్ నిర్వహించిన సరదా సాహిత్య క్విజ్ లో అందరూ పాల్గొని ఆనందించారు. డా. పద్మజ ఉసిరికల (ఖతార్) ప్రార్థనా గీతంతో ప్రారంభం అయిన రెండవ రోజు (మార్చ్ 10, 2024) మొదటి సభలో గడుగ్గాయ్ బాలల పత్రిక మొదలైన 8 నూతన గ్రంధావిష్కరణలు జరిగాయి. ఆ రోజు సాయంత్రం సుమారు 8 గంటల దాకా జరిగిన ప్రసంగ వేదికలలో ఎంతో మంది సాహితీవేత్తలు తమ సాహిత్య ప్రసంగాలని వినిపించారు. ఈ రోజు జరిగిన "స్వీయ కవితా పఠనం" వేదికలో 28 మంది కవులు తమ కవితలని వినిపించి సభాసదులని ఆకట్టుకున్నారు. డా. శైలజ కాళ్ళకూరి 5 గురు

యువతీయువకులతో ఈనాటి నేపథ్యంలో బాలబాలికలకి తెలుగు చదవడం, మాట్లాడడం మీద మంచి అవగాహనా కార్యక్రమం "తెలుగు నుడి–పలుకుబడి" అత్యంత ఆసక్తికరంగా, ఉత్తేజం కలిగించింది.

రెండు రోజుల పాటు 20 వేదికలలో సుమారు 120 మంది కవులు, వక్తలు 350 మందికి పైగా ప్రతినిధులు అనేక ప్రాంతాలనుండి, అమెరికా, ఖతార్, హాంగ్ కాంగ్, ఆస్ట్రేలియా మొదలైన దేశాల నుండి తరలి వచ్చి ఈ సదస్సును విజయవంతం చేశారు. ఆచార్య యార్లగడ్డ వారి 'నా సాహితీ ప్రస్థానం", తెలుగు భాష మీద మండలి బుద్ధ ప్రసాద్ గారి ప్రసంగం, నన్నయ కవితా శిల్పం మీద ఆచార్య శలాక రఘునాథ శర్మ గారి ప్రవచనం, ఆచార్య వెలమల సిమ్మన్న గారి "నాడు నేడు తెలుగు భాష, జొన్నవిత్తుల వారి తెలుగు భాష, సాహిత్య పరిరక్షణ మీద దిశానిర్దేశం చేసిన ఉత్తేజపూరితమైన ప్రసంగం, తెలుగు పాట, లలిత సంగీతం మీద డా. వడ్డేపల్లి వారి సాధికార ప్రసంగం, శతావధాని బులుసు అపర్ణ "పద్య నాటకం సాహిత్యం', రాజశ్రీ కేతవరపు "లేఖా సాహిత్యం", డా. ప్రభల జానకి "మహమ్మదీయ హరికథలు". కొంచాడ మల్లికేశ్వర రావు 'ఆస్ట్రేలియాలో 60 వసంతాలు" పాలపర్తి వారి అచ్చ తెలుగు మీద ప్రసంగం, డేనియల్ నెజెర్స్ తన పరిశోధనల మీద తెలుగులో చేసిన ప్రసంగం, డా. అద్దంకి శ్రీనివాస్ వ్యాఖ్యానాల్లో విశేషాంశాల మీద సాధికార ప్రసంగం, డా. వారిజా రాణి గారి అత్యంత శ్రావ్యమైన ప్రసంగం, తెలుగు భాష మీద ఆమె పాట, డా. వోలేటి పార్వతీశం 'కవిరాజ హంసలు", స్వర వీణాపాణి ఉత్తేజపూర్వకంగా మాతృ భాష, మాతృభూమి, కన్నతల్లి త్రయం మీద చేసిన సాహిత్య ప్రసంగం, గానం, కడిమిళ్ళ వారి పద్య చమత్కారం, పానుగంటి వారి మీద ద్విభాష్యం వారి ప్రసంగం, గజేంద్ర మోక్షంలో వ్యక్తిత్వ వికాసం మీద ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ, జయంతి ప్రకాశ శర్మ "కాలగమనంలో కథా వస్తువు మీద సాధికారిక వివరణ, కరీం నగర్ కి చెందిన సబ్బని లక్ష్మీ నారాయణ తమకి చెరువలో ఉన్న నది మీద విశ్వనాథ రచించిన 'మ్రోయు తుమ్మెద" నవలా విశ్లేషణ, డా. కొచ్చెర్లకోట జగదీష్ 'నిజ జీవితం నుండి హాస్య రచనలు", రమా శాండిల్య "దేవాలయం" మీద ఆసక్తికరమైన ప్రసంగం, కవి శిఖామణీ' దళిత కవిత్రయం: ప్రసంగం, కవి సంధ్య 47 వ సంచిక ఆవిష్కరణ, గుండు వల్లీశ్వర్ "తెలుగులో అనువాద రచనలు" సాధికార ప్రసంగం, కొత్తపల్లి బంగార్రాజు "ఆధునిక నాటక రంగం" మీద విశ్లేషాత్మక ప్రసంగం, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారి" వేమన పద్యాలు–చందస్సు" మీద అత్యంత ఆసక్తికరమైన విశ్లేషణ, మరచిపోయిన తెలుగు మరుగుల మీద జి.వి. పూర్ణచంద్ ప్రసంగం మొదలైన అనేక వైవిధ్య భరితమైన ప్రసంగాలు దేని కదే సాటి అనిపించేలా సభికులని కట్టిపడేశాయి. ఆఖరి వేదికగా రూపు దిద్దుకున్న "కాకినాడ వేదిక" లో దాట్ల దేవదానం రాజు, శ్రీకంతస్ఫూర్తి, మాకినీడి సూర్య భాస్కర్, ర్యాలి ప్రసాద్, బొల్లోజు బాబా మొదలైన వారి ప్రసంగాలు తలమానికంగా నిలిచాయి.

ముగింపు వేదికలో వంగూరి చిట్టెన్ రాజు, ఇతర కార్యవర్గ సభ్యులు దంటు కళాక్షేత్ర బృంద నాయకుడు శ్రీ దంటు భాస్కర్ గారినీ, ప్రభుదాస్ మొదలైన ఇతరులనీ సత్కరించారు. అందరి స్పందనలతో సదస్సు దిగ్విజయంగా ముగిసింది. కాకినాడలో తొలిసారిగా జరిగిన ఈ జాతీయ స్థాయి తెలుగు సాహితీ సదస్సుకు వచ్చిన స్పందన అనూహ్యమే కాక, సదస్సు జరిగిన తీరు, అంతమంది సాహితీవేత్తలు ఒకే వేదిక మీద తమ ప్రసంగాల ద్వారా పంచుకున్న వినోదభరితమైన సాహితీ పరిజ్ఞానం సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన సహ సాహితీవేత్తలు, ప్రతినిధులు ఎంతో ఉత్సుకతతో ఆస్వాదించారు. పరి వర్తన, ప్రజా విద్యాలయం (వక్కలంక రామకృష్ణ), నవసేన (షైక్ ఫర్హా, కౌసార్), ఎస్ ఎస్ ఎస్ (డా. పి. చిరంజీవినీ కుమారి గారు) మొదలైన స్థానిక సేవా సంస్థలు, విద్యాలయాల నుంచి సుమారు యువతీయువకులు అటు అతిథి మర్యాదలు, భోజన సదుపాయాలు, పుస్తక శాల, సభా ప్రాగణం మొదలైన అన్నిటా తామే అయి సదస్సు నిర్వహణలో స్వచ్ఛందంగా ఎంతో క్రమ శిక్షణ తో పాల్గొని అందరి మెప్పు. ఆశీస్సులు పొందారు. రుచి కరమైన భోజన సదుపాయాలు చేసిన రవి కందాళ ( 9848413183)
ఆడియో/వీడియో మొత్తం నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించిన LED Live media అధినేత వాసు వోలేటి (99496 07738) అందరి ప్రశంసలూ పొందారు. అత్యంత వ్యయంతో కూడిన ఈ ప్రతిష్ఠాత్మక తెలుగు సాహితీ సదస్సుకు సార్వభౌమ పోషకులుగా హైదరాబాద్

వాస్తవ్యులు శ్రీ బొల్లినేని కృష్ణయ్య, 'పద్మభూషణ్" డా. యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, 'పద్మభూషణ్' డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, వంశీ ఆర్ట్స్, వేగేశ్న ఫౌండేషన్, ఘంటసాల ఇంటఎ నేషనల్ ఫౌండేషన్ ల అధినేత డా. వంశీ రామరాజు, అసమాన గాయనీగాయకులు వై.ఎస్. రామకృష్ణ & లలిత, మల్లిక్ పుచ్చా & ఈశ్వర కుటుంబాలు, కాకినాడ వాస్తవ్యులు కాకినాడ సీ పోర్ట్ కంపెనీ చైర్మన్ డా.కె.వి రావు, అమెరికా నుండి అపర్ణ & సుబ్బారావు గునుపూడి (కాలిఫోర్నియా), లలితా త్రిపుర సుందరి (సెయింట్ లూయిస్), మీర్ అబ్దుల్లా(వాషింగ్ టన్) చక్రవర్తి పోషకులుగా సుప్రసిద్ధ సాహితీవేత్త డా. కె.వి రమణాచారి, డా. ఏ.వి. గురవా రెడ్డి, శాయి రాచకొండ (అమెరికా), కాకినాడకి చెందిన పారిశ్రామిక వేత్తలు కె. పార్ధ సారధి (SRMT), నారాయణ మురళి (NCS Industries), డా. కోడి రామారావు (అభు ధాబి) , ఇందిర & శాస్త్రి చెరువు (అమెరికా), సింగపూర్ కి చెందిన శ్రీ సాంస్కృతిక కళా సారధి సంస్థ, మహారాజ, రాజ పోషకులుగా పలువురు వదాన్యులు తమ తెలుగు భాష, సాహిత్యాభిమానాలని చాటుకుని సభాసదుల ప్రశంసలు, ధన్యవాదాలు అందుకున్నారు. అందుబాటులో వదాన్యులకి వేదిక మీద జ్ఞాపిక బహూకరణ జరిగింది.

తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు రెండు రోజుల వీడియో, ఫొటోలు ఈ క్రింది లింక్స్ లో చూసి ఆనందించవచ్చును.

సదస్సు ప్రత్యక్ష ప్రసారం

https://www.youtube.com/channel/UCX9tl92zikUSpHp0MuNTiLQ

సదస్సు ఫొటోల లింక్స్:

https://drive.google.com/drive/folders/1iWT6RFBsF9QQbxOwisFFAJA6mOAtV2fz

https://drive.google.com/drive/folders/1mWE7eg3pBhsQYGmlaarVAk-d7TVMtLpp

https://drive.google.com/drive/folders/1VgUu0Gur-Qg0nVzPCElZn83pFPH9Znjw

ఆఖరిగా...

నిర్వాహక కమిటీ సభ్యులు వంగూరి చిట్టెన్ రాజు, వై.ఎస్.ఎన్.మూర్తి, మార్ని జానకిరామ చౌదరి, గౌరినాయుడు, అవధానుల మణిబాబు, జోస్యుల కృష్ణబాబు, కె.వి.ఎస్.ఆర్ ప్రకాష్, డా. శైలజ కాళ్ళకూరి, వక్కలంక రామకృష్ణ, చింతపల్లి సుబ్బారావు. వంశీ రామరాజు, ఎర్రాప్రగడ రామకృష్ణ, లక్ష్మీ రాయవరపు తదితరులు కార్యకర్తలుగా చేసిన నిర్విరామ కృషి ఈ సదస్సు విజయంలో ప్రస్ఫుటంగా కనుపించింది.

**COMMENTS**